

# యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

- **జనగామ ఏసీపీ పార్థసారథి**
- **వీవర్స్ కాలనీలో కార్డన్ సెర్చ్..**

**జనగామ, మన చౌరాస్తా :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమ శిక్షణతో నడుచుకోవాలని జనగామ ఏసీపీ పార్థసారథి సూచించారు. మంగళవారం జనగామలోని వీవర్స్ కాలనీలో జనగామ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఏసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా సూచించారు. గంజాయి, గుట్కా, మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. నిషేధిత పదార్థాలు అమ్మినా.. కొన్నా నేరమే అని గుర్తుచేశారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ఆర్టీఏ నిబంధనలు పాటించని 15 బైకులు, రూ.6 వేల విలువ చేసే మద్యం బాటిళ్లు, ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ఒక ఆటోను సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ రఘుపతి రెడ్డి, ఎస్సైలు భరత్, చెన్నకేశవులు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

- **హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి**

హనుమకొండ, మన చౌరాస్తా : వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హనుమకొండ ఏసీపీ కే .దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హనుమకొండలోని వాజ్ పాయ్ కాలనీలో సుబేదారి, హనుమకొండ , కేయూ సీఐలతో కలసి సైబర్ క్రైమ్ , మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసంఘిక కార్యకలాపాలు డ్రగ్స్, గంజాయి ఇతర నేరాలపై స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానం కలిగే విధంగా ఉన్నట్లు గుర్తించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు సూచించారు. 15 టూ వీలర్స్ ,2 ఆటోలు ని సీజ్ చేశారు.





# జనగామ ఆర్టీసీ డ్రైవర్ గురువయ్యకు సన్మానం

**హనుమకొండ, మన చౌరాస్తా :** ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా జనగామకు చెందిన డ్రైవర్ పన్నీరు గురువయ్యను టీజీఎస్ ఆర్టీసీ సన్మానించింది. ఈ మేరకు మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ ఆర్ఎం విజయ్ భాను, జనగామ డీఎం స్వాతి చేత మీదుగా గురువయ్య ప్రమాద రహిత సర్టిఫికెట్ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ఆయనను పూసల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు చిన్నిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పన్నీరు భాను చందర్, కోశాధికారి వెంకట్రములు తదితరులు అభినందించారు.




www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way
'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9676400812